ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 21.04.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, కొరియా దేశాల మధ్య వివిధ రంగాల్లో నాలుగు కీలక అవగాహన ఒప్పందాలు కుదర్చుకోవడంతో పాటు పారిశ్రామిక సహకార కమిటీని ఏర్పాటు చేసేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి.
2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ఒడిశాలో పర్యటిస్తారు.
3. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు నుండి మూడు రోజుల పాటు జర్మనీలో పర్యటిస్తారు.
4. ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా నిన్న అహ్మదాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ పై ముంబై ఇండియన్స్ 99 పరుగుల తేడాతో విజయం సాధించింది.

---------------------------

**EVE. PM KOREA**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ మధ్య నిన్న న్యూఢిల్లీలో ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా క్రీడలు, సాంస్కృతిక, సృజనాత్మక పరిశ్రమలు, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగాలలో నాలుగు ముఖ్యమైన అవగాహన ఒప్పందాలు కుదిరాయి. వీటితో పాటు పారిశ్రామిక సహకార కమిటీని ఏర్పాటు చేసేందుకు కూడా ఉభయ దేశాలు అంగీకరించాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.ప్రస్తుతం ప్రపంచ ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ - భారత్, దక్షిణ కొరియాలు శాంతి, స్థిరత్వానికి చిహ్నాలుగా నిలుస్తున్నాయని మోదీ వ్యాఖ్యానించారు. ఇరు దేశాల మధ్య ఉన్న విశ్వసనీయ భాగస్వామ్యాన్ని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మారుస్తున్నామని పేర్కొన్నారు.

**PM-MODI-ON-GLOBAL-TENSTION**

దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ మాట్లాడుతూ... గ్లోబల్ సౌత్ దేశాలకు భారత్ ఒక నాయకత్వ దేశంగా ఎదిగిందన్నారు. రక్షణ, కృత్రిమ మేధ, నౌకానిర్మాణ రంగాలలో సహకారాన్ని మరింత విస్తరిస్తామని తెలిపారు. పరస్పర అభివృద్ధి, ఆవిష్కరణల కోసం భారత్, కొరియా ఆదర్శవంతమైన భాగస్వాములుగా నిలుస్తాయని పేర్కొన్నారు.

**NSD**

-----------------------

**NT. INDIA KOREA BUSINESS- GOYAL**

భారత్, కొరియా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం ప్రస్తుతం 27 బిలియన్ డాలర్లుగా ఉందని, రాబోయే నాలుగేళ్లలో ఈ సంఖ్యను రెట్టింపు చేయాలనే ఉమ్మడి లక్ష్యాన్ని కలిగి ఉన్నామని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.

నిన్న న్యూఢిల్లీలో జరిగిన 'ఇండియా-కొరియా బిజినెస్ ఫోరం' ప్రారంభ సదస్సులో మాట్లాడుతూ ఆయన..... ఈ పర్యటన ఇరు దేశాల సంబంధాల్లో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించే దిశగా కీలక అడుగు అని అభివర్ణించారు.

**Byte -Piyush Goyal**

కొరియన్ సంస్థలు విస్తృత శ్రేణి ఉత్పత్తులు, సేవలను అందించడం ద్వారా భారతదేశ అభివృద్ధికి సహకరిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం **4 ట్రిలియన్ డాలర్ల** ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్, 2047 నాటికి **30 ట్రిలియన్ డాలర్ల** ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

**NSD**

-----------------------

**PREZ-ODISHA VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ఒడిశాలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా రూర్కెలలో నూతనంగా నిర్మించిన ప్లానిటోరియం, సైన్స్ సెంటర్ ను రాష్ట్రపతి ప్రారంభిస్తారు. ఇది విద్యార్థులలో, సామాన్య ప్రజలలో శాస్త్రీయ అవగాహనను పెంచడానికి దోహదపడుతుంది.

పర్యావరణ పరిరక్షణ, వినోదం కోసం ఉద్దేశించిన నిర్మల్ ముండా పరివేష్ పథ్  ను కూడా రాష్ట్రపతి ఆవిష్కరిస్తారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంను రాష్ట్రపతి ప్రారంభిస్తారు.

**NSD**

**----------------------**

**RAJNATH-GERMANY VISIT**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భారత్, జర్మనీ దేశాల మధ్య వ్యూహాత్మక రక్షణ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈరోజు నుండి మూడు రోజుల పాటు జర్మనీలో పర్యటిస్తారు. జర్మనీ రక్షణ మంత్రి బోరిస్ పిస్టోరియస్ తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ప్రస్తుత రక్షణ సహకార కార్యక్రమాలను సమీక్షించడంతో పాటు, కొత్త మార్గాలను అన్వేషించడానికి ఈ పర్యటన ఒక అవకాశాన్ని కల్పిస్తుందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. రక్షణ పారిశ్రామిక సహకారాన్ని పెంపొందించడం, సైనిక సంబంధాలను బలోపేతం చేయడం, సైబర్ సెక్యూరిటీ, కృత్రిమ మేథ, డ్రోన్ల వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలలో అవకాశాలను అన్వేషించడంపై చర్చిస్తారు.  ఇరువురు రక్షణ మంత్రుల సమక్షంలో రక్షణ పారిశ్రామిక సహకార ప్రణాళిక 'ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ కార్యకలాపాల శిక్షణ'లో సహకారం కోసం కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది.

**NSD**

**----------------------**

**VP- CIVIL SERVANTS DAY**

ఈరోజు న్యూఢిల్లీలో జరగనున్న 18వ సివిల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ సివిల్ సర్వెంట్లను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

"వికసిత్ భారత్  పౌర-కేంద్రీకృత పాలన, చివరి మైలు వరకు అభివృద్ధి" ఇనేది ఈ ఏడాది ఇతివృత్తంగా ఉంది.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు డాక్టర్ జితేంద్ర సింగ్, జితన్ రామ్ మాంఝీ జగత్ ప్రకాష్ నడ్డా, శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సదస్సులో పాల్గొంటారు. దేశవ్యాప్తంగా ఉన్న సివిల్ సర్వెంట్లు - పౌరుల సేవకు పునరంకితం కావడానికి, తమ విధుల్లో అత్యుత్తమ పనితీరును కనబరిచేలా తమ నిబద్ధతను పునరుద్ధరించుకోవడానికి సివిల్ సర్వీసెస్ దినోత్సవాన్ని ఏటా నిర్వహిస్తున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

----------------------

**GOVT WEST ASIA BRIEFING EARLY**

పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ పరిస్థితులపై, ప్రవాస భారతీయుల భద్రతపై కీలక సమీక్ష నిర్వహించింది. నిన్న న్యూఢిల్లీలో జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల సమావేశంలో పెట్రోలియం, విదేశీ వ్యవహారాలు, నౌకాయాన శాఖల ఉన్నతాధికారులు తాజా పరిస్థితిని వివరించారు. పశ్చిమ ఆసియా సంక్షోభం కారణంగా సరఫరాలో అంతరాయాలు ఏర్పడినప్పటికీ, దేశ వ్యాప్తంగా వంటగ్యాస్ సరఫరా స్థిరంగా ఉందని పెట్రోలియం శాఖ కార్యదర్శి సుజాత శర్మ స్పష్టం చేశారు.

నౌకాయాన మంత్రిత్వ శాఖ డైరెక్టర్ మన్‌దీప్ సింగ్ రంధావా మాట్లాడుతూ... 97 వేల మెట్రిక్ టన్నుల ముడి చమురుతో వస్తున్న భారత నౌక 'దేశ్‌గరిమ' ఈనెల 18న హార్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటిందని తెలిపారు. అయితే, మరో రెండు భారతీయ నౌకలపై హార్ముజ్ జలసంధి వద్ద కాల్పులు జరిగినట్లు సమాచారం అందిందని వెల్లడించారు.

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి అసీమ్ ఆర్. మహాజన్ మాట్లాడుతూ... గల్ఫ్, పశ్చిమాసియా ప్రాంతంలోని భారతీయుల భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, దీని కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్ నిరంతరం పనిచేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వాలతో కూడా సమన్వయం చేసుకుంటున్నామని వివరించారు.

**NSD**

----------------------

**IPL**

ఐపీఎల్ క్రికెట్ లో భాగంగా నిన్న రాత్రి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ పై ముంబై ఇండియన్స్ 99 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. అనంతరం 200 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్ టైటాన్స్, ముంబై బౌలర్ల ధాటికి 15.5 ఓవర్లలోనే 100 పరుగులకు ఆలౌట్ అయ్యింది. తిలక్ వర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. కాగా ఈ రోజు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తలపడతాయి.

**NSD**

**----------------------**

**RAILWAY - SUMMER SPECIAL TRAIN TRIPS**

వేసవిలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భారత రైల్వే శాఖ జూలై 15 వరకు మొత్తం 18 వేల 262 వేసవి ప్రత్యేక రైలు ట్రిప్పులను నడపాలని నిర్ణయించింది. మొత్తం 908 ప్రత్యేక రైళ్ల ద్వారా ఈ ట్రిప్పులను నిర్వహిస్తారు. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా, గమ్యస్థానాలకు చేరుస్తామని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**----------------------**

**SJ:BK MP-I 21.04.2026**

**VP- CIVIL SERVANTS DAY**

Vice President C P Radhakrishnan will address Civil Servants on the 18th Civil Services Day in New Delhi today. This event will be organised by the Department of Administrative Reforms and Public Grievances (DARPG), under the Ministry of Personnel, Public Grievances and Pensions. The theme for this year's event is Viksit Bharat: Citizen-Centric Governance and

Development at the Last Mile. Minister of State for Personnel, Public Grievances and Pensions, Dr Jitendra Singh, Micro, Small and Medium Enterprises Minister, Jitan Ram Manjhi, Health and Family Welfare Minister, Jagat Prakash Nadda and Agriculture and Farmers Welfare Minister, Shivraj Singh Chouhan, will address the gathering on this occasion. The Personnel, Public Grievances and Pensions Ministry said that the Civil Services Day is observed annually as an occasion for the Civil Servants across India to rededicate themselves to the cause of citizens and renew their commitment to public service and excellence in their work.

**<> VISHNU/ARZOO/0523/HRS**

**SJ:BK MP-I 21.04.2026**

**PREZ-ODISHA VISIT**

President Droupadi Murmu will visit Odisha today. During the day-long visit, the President will inaugurate a Planetarium and Science Centre, and the Nirmal Munda Parivesh Path, at a public function in Rourkela. President Murmu will also inaugurate a Tribal Museum and Integrated Command and Control Centre at Rourkela.

**<<<>>> CB/PRIYA/0448/**

**SJ:BK MP-I**
**21.04.2026**

**RAJNATH-GERMANY VISIT**

Defence Minister Rajnath Singh will embark on a three-day visit to Germany from today to further strengthen the strategic defence partnership between the two countries. The Defence Ministry said, the visit will provide an opportunity to review the ongoing defence cooperation initiatives and identify new avenues for collaboration between the defence industries of both countries. During his visit, Mr Singh is scheduled to hold bilateral talks with his German counterpart Boris Pistorius. The discussions will focus on enhancing defence industrial collaboration, strengthening military-to-military engagements, and exploring opportunities in emerging domains such as cyber security, artificial intelligence, and drones.

A Defence Industrial Cooperation Roadmap and Implementing Arrangement for Cooperation in UN Peacekeeping Operations Training are likely to be signed in the presence of both Defence Ministers. The Defence Minister is also expected to interact with key representatives of the German defence industry, with a view to promoting joint development and co-

production under the Make-in-India initiative. The visit aims to further deepen bilateral ties and contribute to regional and global peace, stability, and prosperity.

India and Germany share a strong and multifaceted strategic partnership, anchored in democratic values, rule of law, and a shared commitment to a rule-based international order. Defence and security cooperation has emerged as an important pillar of this partnership in recent years.

**<><>CB/SAKLEN/RISHU/0447/**

**SJ: MP-II 21.04.2026**

**IPL**

In IPL cricket, Mumbai Indians defeated Gujarat Titans by 99 runs in a league-stage match at the Narendra Modi Stadium in Ahmedabad last night. Put into bat first, Mumbai Indians posted 199 runs for five wickets in 20 overs, riding on Tilak Varma's maiden unbeaten century in just 45 balls. In reply, Gujarat Titans were bundled out for 100 runs in 15.5 overs. Tilak Varma was named the player of the match. Today, Sun Risers Hyderabad will face Delhi Capitals at Rajiv Gandhi International Stadium in Hyderabad. The match will start at 7:30 PM. **IMAL/CB/NET/0411 HRS**

**BAIG: MS NP-1 20.04.2026**

**NT. INDIA KOREA BUSINESS- GOYAL**

Union Commerce and Industry Minister Piyush Goyal said that bilateral trade between India and Korea currently stands at 27 billion dollars, with a shared goal of doubling this figure over the next four years.

Addressing the Opening Session of India-Korea Business Forum in New Delhi today, he described the visit as a defining step toward launching a new chapter in the relationship. He informed that both nations have agreed to upgrade their comprehensive economic partnership by addressing key non-tariff barriers, simplifying business processes, and creating opportunities for a more balanced economic relationship.

**Byte -Piyush Goyal**

The Union Minister said, India and Korea share a long-standing relationship that stretches back thousands of years, built on trust, shared

democratic values, and deep civilisational ties. He noted that Korean firms are actively contributing to India’s growth by offering a wide range of products and services. Mr Goyal said that despite global uncertainties, India stands as an oasis of stability. He added that currently a 4 trillion dollar economy, India is projected to grow into a 30 trillion dollar economy by 2047, presenting vast opportunities for businesses to expand and thrive as part of this journey.

**Byte- Piyush Goyal**

**Addressing the gathering, South Korean President Lee Jae Myung said, India, as the world’s fourth-largest economy and home to 1.4 billion people, stands as a key pillar of the global economy. He emphasized the need to prepare high-tech industries for the future through collaboration and by leveraging India’s strengths in artificial intelligence. He further stated that cooperation in the shipping sector will be strengthened.**

During the business forum, 16 MoUs were signed between both nations to boost bilateral cooperation. **AMAN/2133 HRS**

**EVE. PM KOREA**

India and South Korea today signed four MoUs for cooperation in the fields of Sports, Cultural and Creative Industries, Small and Medium Enterprises and for establishment of Industrial Cooperation Committee. Both sides also exchanged Joint Declaration on resuming the negotiations to upgrade the Comprehensive Economic Partnership agreement and the Framework for India-Korea Digital Bridge. These were signed and exchanged after the talks between Prime Minister Narendra Modi and President of South Korea Lee Jae Myung in New Delhi today.

In his press statement, Mr Modi said that in this era of global tension, India and Korea together convey a message of peace and stability. He said, through the shared efforts, both India and Korea will continue to contribute towards a peaceful, progressive, and inclusive Indo-Pacific. The Prime Minister said, today, both nations are laying the foundation for the success stories of the next decade. He said, to further deepen the partnerships in

AI, semiconductors, and information technology, the India-Korea Digital Bridge is being launched. Mr Modi said, India and Korea are transforming the trusted partnership into a futuristic partnership. He said, both sides will realize new opportunities for cooperation in every sector, from chips to ships, talent to technology, and entertainment to energy. The Prime Minister expressed happiness that Korea is joining the International Solar Alliance and the Indo-Pacific Oceans Initiative today. He said, this visit of President of Korea to India is taking place after eight years and it is of immense significance. Mr Modi said, democratic values, a market economy, and respect for the rule of law are embedded in the DNA of both the nations. He said, both countries also share a common outlook regarding the Indo-Pacific region. The Prime Minister said, India and Korea share cultural ties that span thousands of years. He said, the story of Princess Suriratna of Ayodhya and King Kim-Suro of Korea which dates back two thousand years, constitutes the shared heritage. Mr Modi said, today, K-Pop and K-Dramas are becoming immensely popular in India. He said, similarly, the recognition of Indian cinema and culture is also growing in Korea. The Prime Minister said, bilateral trade between India and Korea has reached 27 billion dollars and today both nations have taken several important decisions to increase this to 50 billion dollars by 2030.

In his statement, President of South Korea Lee Jae Myung said that India has emerged as a leader in the Global South. He added that both nations will expand cooperation in Defence, AI, and Shipbuilding. Mr Lee said, he and Mr Modi exchanged views on the recent events unfolding in the Middle East and agreed that restoring stability and peace in the Middle East is crucial to global security and the economy. He said, in the era of uncertainty, India and Korea can be the most ideal partners for comprehensive cooperation to promote mutual growth and innovation.